‘ఆడుదాం-ఆంధ్రా’ను విజయవంతం చేద్దాం



బొండపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు, అధికారులు, నాయకులు



చీపురుపల్లిలో ర్యాలీ చేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ, నాయకులు, అధికారులు



జామిలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీపీ అరుణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్, తదితరులు



గజపతినగరం నాలుగురోడ్ల కూడలిలో ప్రజాప్రతినిధులు, అధికారుల మానవ హారం

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ‘ఆడుదాం-ఆంధ్రా’ పేరిట ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అతి పెద్ద క్రీడా టోర్నమెంట్ నిర్వహిస్తోందని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తెలిపారు. ఈనెల 26 నుంచి గ్రామ సచివాలయాల పరిధిలో ప్రారంభం కానున్న క్రీడాపోటీలను వి జయవంతం చేయాలని పిలుపునిస్తూ ఎంపీడీఓలు, వెలుగు,ఉపాధి హామీ, విద్యాశాఖ అధికారు లు, ప్రజాప్రతినిధులు బొండపల్లి,జామి, గజపతినగరం, చీపురుపల్లి, కొత్తవలస, వేపాడ, గుర్ల,దత్తిరాజేరు, గరివిడి మండల కేంద్రాల్లో శనివారం ర్యాలీలు నిర్వహించారు. అయిదు క్రీడాంశాల్లో (క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబా ల్, బ్యాడ్మింటన్) పోటీలు ఉంటాయని, ఇప్పటికే పేర్లు రిజిస్టర్ చేసుకున్న వారంతా పోటీల్లో పాల్గొనాలని కోరారు. సచివాలయం పరిధిలో విజేతలు మండలస్థాయి, అక్కడి నుంచి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సచివాలయ ఉద్యోగులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకుని పోటీలు నిర్వహించాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దత్తిరాజేరు మండలం టి.భూర్జవలసలో ర్యాలీ చేస్తున్న సచివాలయ సిబ్బంది



వేపాడలో ర్యాలీని ప్రారంభిస్తున ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు



కొత్తవలసలో అధికారులు,ఎంపీటీసీలు,సర్పంచ్‌లతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న జెడ్పీటీసీ శ్రీదేవి,ఎంపీపీ గోపమ్మ



గరివిడిలో ఆడుదాం ఆంధ్ర ర్యాలీని ప్రారంభిస్తున్న మండల ప్రత్యేకాధికారి విశ్వేశ్వరరావు



గుర్లలో టూకే రన్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు సూర్యనారాయణరాజు, సన్యాసినాయుడు



శృంగవరపుకోట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

క్లుప్తంగా

కంటకాపల్లిలో వైద్య శిబిరం



రోగులకు మందులు అందజేస్తున్న శారద కర్మాగార ప్రతినిధి ప్రభాత్‌మోహన్

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి సచివాలయం సమీపంలో శారద మెటల్స్, ఎల్లోయిస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వ హించిన మెగా ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరంలో విశాఖపట్నం కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌కు చెందిన స్పెషలిస్టు వైద్యులు సేవలందించారు. గుండె సంబంధిత, నేత్ర, సుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వ హించారు.అవసరమైన ఉచితంగా మందులు అందజేశారు.కాటికాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మదినా అప్పలరమణ, శారద కర్మాగార ప్రతినిధు లు ప్రభాత్‌మోహన్,సన్యాసిరావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

‘ఆడుదాం-ఆంధ్రా’పై సమీక్ష



అధికారులతో సమావేశమైన మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

వేపాడ: సచివాలయాల స్థాయిలో ఈనెల 26 నుంచి నిర్వహించనున్న ‘ఆడుదాం-ఆంధ్రా’ క్రీడా పోటీల నిర్వహణపై మండల అధికారులు, పీఈటీలు, సచివాలయ సిబ్బందితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన పరికరాలను ఇప్పటికే సచివాలయాలకు అందజేశామని చెప్పారు. ఈ క్రీడా పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కూర్మనాథ్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీలను సద్వినియోగించుకోవాలి



పాడిరైతుకి గడ్డి కత్తిరింపు యంత్రం అదజేస్తున్న పశువైద్యాధికారి గాయత్రీదేవి

లక్కవరపుకోట: ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను పాడిరైతులు సద్వినియోగించుకోవాలని ఎల్.కోట పశువైద్యాధికారి కె.గాయత్రీదేవి సూచించారు. మండలంలోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన పాడిరైతు దుక్క వెంకటరావుకి రాయితీపై పశుగ్రాసం కత్తిరింపు యంత్రాన్ని శనివారం అందజేశారు. 40శాతం రాయితీపై ప్రభుత్వం ఈ యంత్రాలను పాడి రైతులకు అందజేస్తోందని తెలిపారు. ఈయంత్రాలు కావాల్సిన వా రు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఘనంగా గీతా జయంతి వేడుకలు



గరివిడిలోని బ్రహ్మకుటీరంలో ప్రవచనాలు చెబుతున్న స్వామీజీలు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలోని గర్భాం రోడ్డులో ఉన్న బ్రహ్మకుటీరంలో జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, వాకాడ గోపి, వాకాడ జయలక్ష్మి ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు మూడో రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు నిత్య తృప్తానంద సరస్వతి, స్వామి తత్వవిదానంద సరస్వతి నేతృత్వంలో శ్రీకాళహస్తి, రిషికేష్, కేదార్నాథ్, తదితర పుణ్యక్షేత్రాల నుంచి వచ్చిన స్వామీజీలు ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.

అర్తమూరులో..

గరివిడి మండలం, అర్తమూరు గ్రామంలోని గీతా మందిరంలో గీతాజయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

ట్రై సైకిల్ అందజేత



గణేష్‌కు బ్యాటరీ ట్రై సైకిల్ అందిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం రూరల్: చీపురుపల్లి మండలం ఇటకర్లపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు అంబళ్ల గణేష్‌కు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం తన కార్యాలయం ఆవరణలో బ్యాటరీ ట్రై సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో పలాస నియోజవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు కేవీవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై నిఘా

- విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ



కొత్తవలసలో పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న డీఐజీ హరికృష్ణ

కొత్తవలస: ఆన్‌లైన్, సైబర్ మోసాలపై ప్రత్యేక నిఘా పెట్టామని విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. పోలీస్ సిబ్బంది సీఐ ఎస్.చంద్రశేఖర్ నేతృత్వంలో గౌరవవందనం సమర్పించారు. అనంతరం డీఐజీ స్టేషన్ ప్రాంగణం, రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత సోషల్ మీడియా,ఇంటర్ నెట్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఆయన వెంట విజయనగరం అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్, డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట సీఐఎస్.బాలసూర్యారావు, ఎస్ఐలు వీరజనార్దన్, బొడ్డు దేవి, హేమంత్ తదితరులు ఉన్నారు.

గరివిడి పోలీస్‌స్టేషన్ సందర్శన

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పోలీస్ స్టేషన్‌ను విశాఖపట్నం రేంజ్ డీఐజీ హరికృష్ణ శనివారం సందర్శించారు. స్టేషన్‌లో సీడీ ఫైల్స్, రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట విజయనగరం అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్, చీపురుపల్లి డీఎస్పీ చక్రవర్తి, సీఐ ఉపేంద్ర, ఎస్ఐ ఎల్.దామోదరరావు ఉన్నారు.

విద్యారంగానికి పెద్దపీట



గరుడుబిల్లిలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిన్నంనాయుడు

బొండపల్లి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారని, విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. మండలంలోని గరుడుబిల్లి, బొండ పల్లి ఉన్నత పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రూ.35 వేల విలువ చేసే బైజూస్ కంటెంట్ ప్రీలోడెడ్ ట్యాబ్‌లను సర్కారు బడుల్లో చదువు కునే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. నాడు-నేడులో భాగం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీ గొండేల ఈశ్వరరావు, సర్పంచ్‌లు బొద్దల కృష్ణవేణి, బొండపల్లి ఈశ్వరరావు, ఎంఈఓలు శోభారాణి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి



బొండపల్లి: అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



వేపాడ: బల్లంకిలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

బొండపల్లి: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన వారంతా జనవరి నెలాఖరునాటికి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా చలంనాయు డు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలతో పాటు ‘ఆడుదాం-ఆంధ్రా’ క్రీడా పోటీల నిర్వ హణపై వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జగనన్న లేఅవుట్లలో నిర్మాణాలు ప్రారంభించని వారిని గుర్తించి, పట్టాలు రద్దు చేయాలని చెప్పారు. అలాగే కొత్తగా అర్హత ఉన్న వారిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె దుర్గాప్రసాద్, ఎంపీ డీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశాలకు సిద్ధం కావాలని

వేపాడ: జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం కావాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ లబ్ధిదారు లకు సూచించారు. హౌసింగ్ డేలో భాగంగా మండలంలోని బల్లంకి గ్రామ సచివాలయంలో లబ్ధిదారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల్లో ఎన్ని నిర్మాణాలు పూర్తయ్యాయి, ఎన్ని వివిధ స్థాయిలో ఉన్నాయని సచివాలయ సిబ్బందిని ఆరా తీశారు. ఇంకా నిర్మాణాలు పూర్తి చేయని వారు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. నిర్మాణాలకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే తెలియచేస్తే పరిష్కరిస్తామని చెప్పారు. జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కూర్మనాథ్‌పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు



లక్కవరపుకోట: లచ్చింపేట వెంకటేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



జామి: భీమసింగి వెంకటేశ్వర ఆలయంలో పూజలందుకుంటున్న స్వామివారు



జామి: పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుంటున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు

వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాల వద్ద పోటెత్తారు. స్వామి వార్లకు సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. భక్తులతో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషే కాలు చేయించారు. వేపాడ రామాల యంలో, ఎల్.కోట మండలంలోని లచ్చింపేట కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పలువురు దంపతులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. జామి మండలంలోని పుష్పగిరి గ్రామంలోని పురాతన వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారిని వెన్నతో అలంకరించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర ద్వారంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

– శృంగవరపుకోట/వేపాడ/గజపతినగరం/లక్కవరపుకోట/జామి/దత్తిరాజేరు



శృంగవరపుకోట: ఎస్.కోట వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉత్తర ద్వార దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు



జామి: పుష్పగిరి ఆలయంలో నవనీత సేవలో వేణుగోపాలస్వామి



జామి: కుమరాం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలందుకుంటున్న స్వామివారు



గజపతినగరం: గజపతినగరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు



వేపాడ: వేపాడ రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు



దత్తిరాజేరు: గడసాం వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వేపాడ: వేపాడ కృష్ణాలయంలో శనివారం రాత్రి దీపారాధన చేస్తున్న భక్తులు



శృంగవరపుకోట: భర్తాపురం వేంకటేశ్వర ఆలయంలో బారులు తీరిన భక్తులు



వేపాడ: వేపాడ వేంకటేశ్వర ఆలయంలో పూజలందుకుంటున్న స్వామివారు

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుల నియామకం

వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగాలకు అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ కేంద్రకార్యాలయం శనివారం ఓ ప్రక టన విడుదల చేసింది. గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని మండలాల యువజన విభాగం అధ్యక్షులు వీరే...



కోరాడ భాగ్యరాజు, చీపురుపల్లి



గవిడి శ్రీధర్‌బాబు, గరివిడి



ముద్దాడ వివేక్‌ప్రసాద్, గుర్ల



కొమ్ము శంకరరావు, మెరకముడిదాం

బోడసింగి జగదీశ్వరరావు, బొండపల్లి



దత్తి చిరంజీవి, దత్తిరాజేరు



గేదెల సురేష్, గజపతినగరం



కొండేల విజయ్‌కుమార్, గంట్యాడ



అల్లు సుధీర్, ఎస్.కోట

ఉగ్గిన శ్రీనివాసరావు, వేపాడ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

లక్కవరపుకోట: స్థానిక ఉన్నత పాఠశాల 1997–98 పదోతరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆ పాఠశాల ప్రాంగణంలో అప్పటి ఎస్‌పీఎల్‌లు సీహెచ్.శ్రీనివాసరావు, పసుపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులను సత్కరించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.